ఉపాధి లేక గిరిజనుల వలస బాట!

- ఉపాధి హామీ పనులు కల్పించడంలో అధికారులు విఫలం
- పట్నం బాట పట్టిన రంగం తండా, అజనాతండా ప్రజలు
- పండుగలకు మినహా మిగతా రోజుల్లో జనం లేక తండాలు నిర్మానుష్యం


రంగంతండాలో వలసలతో బోసిపోయిన ఓ వీధి


రంగం తండాలో ఇంటి ఎదుట దీనంగా కూర్చున్న మహిళ

గట్టుప్పల్ : ఉన్న కొద్దో గొప్పో భూమిలో వ్యవసాయం చేద్దామంటే భూగర్భ జలాలు అడుగంటి సాగుకు నీరు అందడం లేదు. కూలి నాలి చేసకుని జీవనం గడుపుదామనుకుంటే పనులు లేవు. ఇక్కడి గిరిజనులకు ఉపాధి హామీ పథకంలో అధికారులు పూర్తిస్థాయిలో పనులు కల్పించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ తండాల ప్రజలు ఉపాధి కోసం పట్నానికి వలస బాట పట్టక తప్పడం లేదు. ఏళ్లుగా ఈ ప్రాంత గిరిజనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపకపోవడంతో వారు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నారు. గిరిజనుల బతుకులు ఇలా దీనావస్థలో ఉన్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. గట్టుప్పల్ మండలం అంతంపేట పరిధిలోని రంగం తండా, అజనాతండాల్లో అక్కడక్కడ వృద్ధులు మినహా ఎవ్వరూ కనిపించరు. ఇక్కడి యువకులు, మహిళలు, మధ్య వయసు మగవారు పనుల కోసం పట్నం బాట పట్టారు. దీంతో ఆ తండాలు జనం లేక నిర్మానుష్యంగా మారాయి. వలసలతో చిన్నారులు లేక ప్రభుత్వ పాఠశాల మూతపడింది. వృద్ధాప్యంలో పిల్లలు తమ వద్ద లేక వృద్ధులు దీన స్థితిలో కాలం వెళ్లదీస్తున్నారు. పండుగలకు మినహా ఊరిలో జనమే కనిపించరు. వృద్ధులకు జ్వరం వస్తే పట్నం నుంచి వారి పిల్లలు వచ్చేదాకా ఎదురు చూడాల్సిందే. ఇక ఆ తండాలకు బస్సు, ఆటోల సౌకర్య లేనే లేదు. కాలి నడకన వెళ్లడానికి కంకర రోడ్డే దిక్కు. ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఆ రోడ్డుపై నుంచి నడవాలంటే ఎక్కడ పడతామో అని వృద్ధులు భయంభయంగా గమ్యస్థానం చేరుకుంటున్నారు.

ఆ రెండు తండాల్లో..

రంగంతండా ఓటర్ల సంఖ్య 226, జనాభా 376 ఉన్నారు. ఇక్కడ సుమారు 35 నుంచి 40 వరకు ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఉన్నాయి. అజనాతండాలో ఓటర్లు 75, జనాభా 115 ఉన్నారు. ఉపాధి హామీ పథకంలో 20 వరకు జాబ్‌కార్డులు ఉన్నాయి. జనాభాకు అనుగుణంగా జాబ్ కార్డులు అందించకపోగా.. కార్డు ఉన్న కూలీలకు అధికారులు సమయానికి ఉపాధి హామీ పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

ఆటోలు నడుపుతూ..హోటళ్లలో పనిచేస్తూ..

హైదరాబాద్‌కు వలస వెళ్లిన యువకులు, మహిళలు రోజువారీ కూలీలుగా పనులు చేస్తూ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. యువకులు అద్దెకు ఆటోలు తీసుకుని నడిపిస్తున్నారు. మహిళలు హోటళ్లలో ఇతరత్రా పనులు చేస్తూ జీవనం గడుపుతున్నారు. పండుగలకు మాత్రమే ఊరి బాట పడుతుండడం తప్ప ఎప్పుడు కూడా సొంత గ్రామానికి రావడం లేదు. తండాల్లో ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల జాడే కనిపించదు. మెయిన్ రోడ్డు సీసీ తప్ప మురికి కాలువలు, ఇంటర్నల్ సీసీ రోడ్లు లేవు.

ప్రత్యేక గ్రామ పంచాయతీకి సిఫారసు..

రెండు తండాలు కలిపి ఓ గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రజలు ఇటీవల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో అధికారులు సైతం ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు సమాచారం. ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు అయితేనన్నా తండాలు అభివృద్ధికి నోచుకుంటాయని గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పనులు కల్పించడంలో అధికారుల వైఫల్యం !

వలసలను నివారించడానికి కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఈ రెండు తండాల్లో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. గిరిజనులకు ఉపాధి హామీ పనులు కల్పించడంతో అధికారులు, సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ తండాల్లోని గిరిజనులకు ఉపాధి హామీ పనులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు.

హైదరాబాద్‌కు వలస పోయారు



పనులు లేక మా ఇద్దరు కుమారులు హైదరాబాద్‌కు వలస పోయారు. ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పండుగలకు వచ్చి పోతుంటారు. కూలి నాలి చేసుకుందామంటే భూగర్భ జలాలు ఎండిపోవడంతో పనులు లేకుండా పోయాయి. మా తండాలకు బీటీ రోడ్డు సౌకర్యం కూడా లేదు. కంకర పోసి వదిలేశారు. కంకర రోడ్డుపై నడవలేకపోతున్నాం.

– సుగుణ, రంగం తండా

అభివృద్ధిలో వెనుకబడిపోయాం



మా తండాలు అభివృద్ధిలో ఎంతో వెనుకబడిపోయాయి. రెండు తండాలను కలిసి నూతన గ్రామ పంచాయతీ చేయాలి. బోర్లు ఎండిపోయి నీళ్ల పారక పంట పొలాలు ఎండిపోయాయి. తండాలో పనులు లేక మా పిల్లలు పట్నం వలసపోయారు. మా తండాకు బీటీ రోడ్డు సౌకర్యం లేదు. సీసీ రోడ్లు లేవు. మా తండాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి,

–నాను, రంగం తండా

తండాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతాం

రంగం తండా, అంజనా తండా గతంలో మర్రిగూడ మండలంలో ఉన్నాయి. ఈ రెండు తండాల్లోని ప్రజలకు ఉపాధి హామీ పథకం అమలు చేయడానికి గట్టుప్పల్ మండలంలో కంప్యూటర్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయలేదు. రెండు తండాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతాం. ఉపాధి హామీ పనులను అందరికీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం.

–మాధవరెడ్డి, గట్టుప్పల్ ఎంపీడీఓ

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిరేకల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల నుంచి అప్పులు తీసుకున్న రైతులు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రూ.2లక్షల పైబడి రుణాలు మాఫీ చేయబోమని పాలకులు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మూడు కార్లు గడిచినా రైతు భరోసా పూర్తి స్థాయిలో అందలేదన్నారు. ఎఎంఆర్‌పీ ద్వారా చెరువులు, కుంటలను నింపడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు గోర్ల వీరయ్య, పల్లె విజయ్, గుర్రం గణేశ్, రాచకొండ శ్రవణ్, దైద పరమేషం, రాచకొండ వెంకన్నగౌడ్, సామ శ్రీనివాస్‌రెడ్డి, యానాల లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


వరి చేను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కేతేపల్లి: నీరు లేక పంటలు ఎండిపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు కోరారు. ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కొండకిందిగూడెం గ్రామంలో సాగు నీరందక ఎండిపోయిన పంట పొలాలను సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా చినవెంకులు మాట్లాడుతూ మూసీ కుడి ప్రధాన కాల్వకు పైభాగంలో ఉన్న గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నీరు ఇంకిపోయి భూగర్భ జలాలు అడుగంటాయని అన్నారు. దీంతో యాసంగిలో రైతులు సాగు చేసిన పంటలకు నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ కుడి కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి చెరువులు నింపినట్లయితే వేసవిలో సాగు, తాగు నీటి ఇబ్బందులు నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల అధ్యక్షుడు సీహెచ్.లూర్థుమారయ్య, అల్లి ప్రభాకర్, వంగూరి వెంకన్న, కేశవులు, పెరిక మల్లయ్య, పులమ్మ, వెంకట్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

రామగిరి (నల్లగొండ): రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం నల్లగొండ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో ముస్లిం పెన్షనర్‌లకు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీశైలం, నారాయణరెడ్డి, కె.రామలింగం, నూనె రంగయ్య, ఎస్.ఆంజనేయులు, ముత్యాల కృష్ణయ్య, మహ్మద్ హుస్సేన్, ఎం.వెంకటరెడ్డి, జి.సత్యం, వై.వాసుదేవ్, పుల్లయ్య, బి.భిక్షం, జె.రమేష్, ఎండీ.ఆజం అలీ, టి.ప్రకాష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

సంతకాల సేకరణ

నల్లగొండ టౌన్: పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని కోరుతూ నల్లగొండ పట్టణంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య, సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, మాన్యంచల్క శాఖ కార్యదర్శి సీత వెంకటయ్య, ఫాతిమా, కృష్ణ, సైదమ్మ, సుల్తాన్, సరస్వతి, పుష్పలత పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత


నియామక పత్రం అందుకుంటున్న రూప

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నల్లగొండకు చెందిన దుబ్బ రూప నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర అధ్యక్షురాలు సునితరావు చేతులమీదుగా రూప హైదరాబాద్‌లో నియామకపత్రం అందుకున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్

నకిరేకల్ : మండలంలోని వల్లాభాపురం, పాలెం గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ కొండయ్య, ఏఈ సంపత్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరావు, నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు, నకిరేకంటి ఏసుపాదం, గాదగోని కొండయ్య, నకిరేకంటి నరేందర్, నయీం, నోముల గోవిందరాజులు, సామ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

నకిరేకల్ : పట్టణంలోని వైశ్య భవన్‌లో ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘం రాష్ట్ర నాయకుడు కోటగిరి దైవదీనం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గజ్జల రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడిగా వీరవెల్లి రఘునాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల, పట్టణ మాజీ అధ్యక్షులు వీర్లపాటి నర్సింహారావు, బ్రహ్మదేవర రాంమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మీశెట్టి శ్రీనివాస్, నల్గొండ శ్రీనివాస్, నాయకులు సోమ యాదగిరి, ఉప్పల రమేష్, బ్రహ్మదేవర రాంమోహన్, మంచుకొండ సోమన్న, వీర్లపాటి జానయ్య, మురారిశెట్టి కృష్ణమూర్తి, బ్రహ్మదేవర రమేష్, బోనగిరి వెంకన్న, రేపాల సతీష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో ఆదివారం ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తెరటుపల్లి చంద్రశేఖర్, కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య మహాసభ మండల నూతన అధ్యక్షుడిగా బిల్లకంటి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడిగా పసునూని శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడిగా ఇడుకుల్ల భిక్షమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వర్గీకరణపై మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

నల్లగొండ: ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. ఉమ్మడి జిల్లాలో మాదిగ ఉద్యోగ సమాఖ్య అధ్యక్షుడిగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని నడిపించడంలో కీలకపాత్ర పోషించిన మల్లయ్యను ఆదివారం నల్లగొండలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అండగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో కత్తుల తులసీదాస్, మేడి చిన్న, తొలకొప్పుల గిరి, పూర్ణానందం, కత్తుల సైదులు, వట్టిపు అంజయ్య, రమేష్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

నకిరేకల్ : పట్టణానికి చెందిన మూడ యాదగిరి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య అండాలు కూతుళ్లు అల్లుళ్లు ఆదివారం తాటికల్ లయన్స్ వృద్ధాశ్రమంలో చీరలు, టవల్స్, షర్ట్స్, లుంగీలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దుసుకు విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, శోభ, శేఖర్, రావిరాల కవిత, ఆశోక్, నాగేష్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


నల్లగొండ టూటౌన్ : శ్రీనైనిక కుటుంబ సభ్యులతో లిటిల్ సోల్జర్ బృందం


నకిరేకల్ : ఆర్థికసాయం అందజేస్తున్న కల్లగీత కార్మిక సంఘం నాయకులు

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని వెంకటరమణ కాలనీకి చెందిన గుత్తేటి నరేష్-రజిత కూతురు ఏడాదిన్నర వయసు గల శ్రీనైనిక అనారోగ్యంతో బాధపడుతోంది. త్రోట్ సర్జరీకి డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆదివారం శ్రీనైనిక ఇంటికి వెళ్లి రూ.18,200 అందించి గొప్ప మనసు చాటుకున్నారు. కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ టీం ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, గుండు విక్రమ్, అనిల్, నాని, సైదులు, లింగయ్య పాల్గొన్నారు.

గీత కార్మికుడికి ..

నకిరేకల్ : పట్టణానికి చెందిన గీత కార్మికుడు రాచకొండ యాదయ్య ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. యాదయ్య పరిస్థితిని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, సంఘ నాయకులు రాచకొండ వెంకట్‌గౌడ్ కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరిక (కానా) ప్రతినిధి నాతి గణేశ్ దృష్టికి తీసుకెళ్లారు. వారు పంపిన రూ.10 వేల ఆర్థికసాయాన్ని గీత కార్మిక సంఘం నాయకులు ఆదివారం యాదయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకుడు బల్గూరు వెంకట్‌గౌడ్, నకిరేకల్ మండల అధ్యక్ష కార్యదర్శులు గునుగుంట్ల బుచ్చిరాములుగౌడ్, కొప్పుల అంజయ్య, పొడిచెటి వీరయ్య, పల్స వెంకటేశ్వర్లు, కొప్పు భవాని, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి..

చిట్యాల: మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన గుమ్మి వీణ కుమారుడు మనోజ్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో వీణతో కలిసి మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుకున్న 2002–03 బ్యాచ్ విద్యార్థులంతా ఆదివారం ఆమెను పరామర్శించి రూ.44,500 వీణకు అందజేశారు.

సర్వీసు రోడ్డు పూర్తిచేయాలని రాస్తారోకో


ఎల్లారెడ్డిగూడెంలో రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో సర్వీసు రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న పాల్గొని మాట్లాడుతూ రోడ్డు పనులు ప్రారంభించి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయలేదన్నారు. సర్వీసు రోడ్డును కుదించడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగనుందని తెలిపారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో బీఎస్పీ నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు, దండు రవి, దండు నాగరాజు, దండు శ్రీను, అంతటి సత్యనారాయణ, బీఎస్పీ నాయకులు వేడి వాసు, అశోక్, సిరిపంగి దిలీప్, దండు శంకర్, లింగయ్య పాల్గొన్నారు.

సీతారామ కల్యాణోత్సవానికి తలంబ్రాల తయారీ


తలంబ్రాలు తయారు చేస్తున్న ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు

చిట్యాల: పట్టణంలో నిర్వహించనున్న శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి తలంబ్రాలు తయారు కార్యక్రమం పట్టణంలోని శివాలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారామచంద్రుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలంతా చేతితో వడ్ల గింజలు గిల్లి తలంబ్రాలను తయారు చేశారు. ఆర్యవైశ్య మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బెలిదె నర్మద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా మాజీ అధ్యక్షురాలు పందిరి గీత, జిల్లా కోశాధికారి వనమా హైమ, అరుంధతి, జిల్లా ఉపాధ్యక్షురాలు బుద్ద విమల, అరుణ, వేలుపల్లి నాగమ్మ, దేవి కవిత, జ్యోతి, రాధ, విజయ, పద్మ, భాను, లక్ష్మి, దివ్య, రాజేశ్వరి, మాధవి, ఉష, అర్చన పాల్గొన్నారు.

భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శం


నల్లగొండ టౌన్: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నకిరేకల్ : భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మునుగోడు : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ టౌన్: భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం నుంచి పెద్ద గడియారం వరకు కాగడాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ చిత్రపటానికి వీరారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, ఎండీ సలీం, నర్సిరెడ్డి సత్తయ్య, తుమ్మల పద్మ నరసింహ, సరోజ, కోట్ల అశోక్‌రెడ్డి, లింగయ్య, మధుసూదన్‌రెడ్డి, అరుణ, గుండాల నరేష్, నగేష్, నాగరాజు, అశోక్, రవీందర్, శంకర్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలు సాధిద్దాం

నల్లగొండ పట్టణంలోని మగ్దూం భవన్‌లో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీరుపారి వెంకటేశ్వర్లు, గడ్డం నవీన్, బండారు శంకర్, పులకరం ఆంజనేయులు, నరేష్, విప్లవ్, వంశీ, సూర్యతేజ, సైదులు, రమేష్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

మునుగోడు: ప్రతి సీపీఎం కార్యకర్త భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం అన్నారు. ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో మునుగోడులో నిర్వహించిన బైక్‌ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్‌కుమార్, వరికుప్పల ముత్యాలు, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, కట్ట లింగస్వామి, పగిళ్ల మధు, చికూరి భిక్షం పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ..

భగత్‌సింగ్ 94వ వర్ధంతిని ఆదివారం మునుగోడులో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉప్పరబోయిన సతీష్, బండారి శంకర్, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, దుబ్బ వెంకన్న, తిరందాసు శ్రీనివాసులు, పుల్కారం ఆంజనేయులు, మల్లేష్, చాపల విప్లవ్ పాల్గొన్నారు.

గట్టుప్పల్ : చండూరు మండల కేంద్రంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి ధనంజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, కత్తుల సైదులు, స్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

మర్రిగూడ : భగత్‌సింగ్ 94వ వర్ధంతిని మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నీలకంఠం రాములు, సల్వోజు రామలింగాచారి, దామెర లక్ష్మి, ఏరుకొండ రాఘవేంద్ర, గిరి, వెంకటయ్య, ఎడ్ల నరసింహ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో..

భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు 94వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ అన్నారు. ఆదివారం పొట్ట అశోక్, ఆకుల రంగమయ్య, కొనిరెడ్డి గిరి, బాలకిషన్, యాదయ్య, శేఖర్, రవి, కిరణ్, చింటూ, యాదగిరి, మహేష్, యాదయ్య, గిరి, రామారావు, జంగయ్య పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పల్లె మల్లేష్, లింగయ్య, ముత్తయ్య, షర్ఫొద్దిన్, పెద్ద అంజయ్య, శేషగిరి, ఎండి.బాబా, రాములు, యాదగిరి, సీత వెంకటయ్య, నరసింహ, మల్లయ్య, జంగయ్య, సోని పాల్గొన్నారు.

తిప్పర్తి : భగత్‌సింగ్ వర్ధంతిని తిప్పర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్, పోకల యూనీస్, ఆకిటి లింగయ్య, గణేశ్, చరణ్, గోపిచంద్ పాల్గొన్నారు.

నకిరేకల్ : భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బహుజన మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బహుజన మహాసభ జిల్లా అధ్యక్షుడు చెట్టుపల్లి కాశీరాం, బొల్లికొండ లింగయ్య, నర్సయ్య, చెరుకు వెంకటాద్రి, కాడింగుల యాదగిరి, నూక భద్రయ్య, మేడిపల్లి సైదులు, గిరిప్రసాద్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా చిట్యాల పట్టణంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, అర్రూరి శ్రీను, ఐతరాజు నర్సింహ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, లడే రాములు, నెల్లికంటి నర్సింహ, కుమారస్వామి, మెట్టు నర్సింహ, గుడిసె లక్ష్మీనారాయణ, డీవైఎఫ్‌ఐ నాయకులు పంది నరేష్, మెట్టు పరమేష్, వడ్డగాని మహేష్, అర్జున్, జిట్ట రమేష్, కిరణ్, సాయి పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో..

ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె.షరీఫ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, బుస్సు అంజయ్య, దుబ్బ విగ్నేష్, ఎస్‌కె.అన్వర్ పాల్గొన్నారు. అదేవిధంగా గుండ్రాంపల్లి గ్రామంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి, గ్రామ కార్యదర్శి కత్తుల యాదయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుబ్బ కుమారస్వామి, గోపగోని నర్సింహ, గోపగోని రామదాసు, అనుముల నాగభూషణం, కత్తుల వినయ్ పాల్గొన్నారు.


తిప్పర్తిలో..



చిట్యాలలో..


మర్రిగూడ : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా


ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నకిరేకల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల పైబడి రుణమాఫీ చేయబోమని ప్రకటించడాన్ని నిరసిస్తూ నకిరేకల్‌లో బీఆర్‌ఎస్ నేత డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో, ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రసన్నరాజ్ మాట్లాడుతూ రూ.2లక్షల పైబడి రుణమాఫీ కాక రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో చల్ల కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చెరుకు వెంకటాద్రి, ఊట్కూరి ఏడుకొండలు, చింతమళ్ల శ్రీను, పాలడుగు యేసు, బొడ్డు వెంకన్న, జెరిపోతుల అంజ య్య, చౌగోని శంకర్, రాంబ్రహ్మాచారి. మహేశ్వరం వెంకన్న, కృష్ణ, సతీష్, సోములు పాల్గొన్నారు.